www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
09 అక్టోబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## హరిహర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటేడ్ ఆధ్వర్యంలో హరిహర ప్రీమియర్ లీగ్

4



## 'అభివృద్ధి పనుల ప్రారంభం'

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సారథ్యంలో తుర్కయంజాల్ అభివృద్ధి పథంలో ముందుందని బీఆర్ఎస్ కౌన్సిలర్ నారని కవితాశేఖర్‌గౌడ్ అన్నారు.

2



## బీఆర్ఎస్ పార్టీలో యువతకు పెద్ద పీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఇసుక బావి, వందనాపురి కాలనీల యువత

3



## పల్లెల రూపురేఖలు మారుతున్నవి

షాద్ నగర్ నియోజకవర్గంలోని గ్రామీణ రహదారులకు మహర్థశ చేకూరనుంది.తాజాగా పంచాయతీరాజ్ శాఖ నుండి రూ. 46.22 కోట్ల నిధులను మంజూరు చేయించి నియోజకవర్గంలోని 18 గ్రామాలకు సంబంధించిన సుమారు 34 కిలోమీటర్ల మేర ఉన్న దారులను బి.టీ పనులతో ఆధునీకరించనున్నారు.

4



# అన్ని వర్గాల అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- శ్రీకాకుళం సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి ఆదేశాలు
- గతంలోనే సొంత నిధులతో 500 గజాల స్థలం

**పటాన్ చెరు-విశాలభారతి :** దేశంలోని 28 రాష్ట్రాల ప్రజలు పటాన్ చెరు నియోజకవర్గంలో జీవనం సాగిస్తున్నారని, కులమత బేధాలు లేకుండా అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు పరిధిలోని శ్రీకాకుళం సంక్షేమ సంఘం కోసం గతంలోనే సొంత నిధులతో 500 గజాల స్థలం కొనుగోలు చేసి అందించడం జరిగిందని, రెండు రోజుల్లో భవన నిర్మాణ పనులను సైతం ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన శ్రీకాకుళం సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ తెలంగాణ బిడ్డలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సాయి తేజ, అధ్యక్షులు యోగేష్, కూర్మ నాయకులు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

**పిఆర్టియు భవనానికి 500 గజాల స్థలం..**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
నవ సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయ రంగానికి

..మిగతా | 2 | లో



## కోడిపందాల స్థావరంపై ఎస్ఓటి పోలీసుల దాడులు

- సుమారు 50 మంది పైన అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడి
- పక్కా సమాచారంతో పోలీసుల దాడి

**జిన్నారం, విశాల భారతి:** బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారంతో ఎస్ ఓ టి పోలీసులు దాడులు

..మిగతా | 2 | లో



## ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలి

### బీజేపి మహిళా నేత గోదావరి అంజిరెడ్డి

### రామచంద్రాపురంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



4

## ట్రైబల్ డిక్లరేషన్ ను ప్రతి రాజకీయ పార్టీ వారి మేనిఫెస్టోలో పెట్టాలి

### గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్





# అన్ని వర్గాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- శ్రీకాకుళం సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి ఆదేశాలు
- గతంలోనే సొంత నిధులతో 500 గజాల స్థలం

**పటాన్ చెరు-విశాలభారతి :** దేశంలోని 28 రాష్ట్రాల ప్రజలు పటాన్ చెరు నియోజకవర్గంలో జీవనం సాగిస్తున్నారని, కులమత బేధాలు లేకుండా అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు పరిధిలోని శ్రీకాకుళం సంక్షేమ సంఘం కోసం గతంలోనే సొంత నిధులతో 500 గజాల స్థలం కొనుగోలు చేసి అందించడం జరిగిందని, రెండు రోజుల్లో భవన నిర్మాణ పనులను సైతం ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన శ్రీకాకుళం సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ తెలంగాణ బిడ్డలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సాయి తేజ, అధ్యక్షులు యోగేష్, కూర్మ నాయకులు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

**పిఆర్టియు భవనానికి 500 గజాల స్థలం..**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

నవ సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయ రంగానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పిఆర్టియు సంఘం భవన నిర్మాణం కోసం 500 గజాల స్థలాన్ని అతి త్వరలో కేటాయించబోతున్నట్లు హామీ ఇచ్చారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని ముదిరాజ్ భవనంలో ఏర్పాటు చేసిన పిఆర్టియు జిల్లా సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాను రాజకీయాల్లో ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, లక్ష్మణ్, కమలాకర్, రవీందర్, ప్రభు, మానయ్య, మదన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# ట్రైబల్ డిక్లరేషన్ ను ప్రతి రాజకీయ పార్టీ వారి మేనిఫెస్టోలో పెట్టాలి

**గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్**

**సికింద్రాబాద్,విశాలభారతి:** గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఓయూ దూరవిద్య కేంద్ర ఆడిటోరియంలో ట్రైబల్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,ఐటిఓ ప్రకాష్ రాథోడ్,ఓయు ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగు నాయక్, తెగ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్, తూటా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రో.రాజు పడియ, తెగ ప్రధాన కార్యదర్శి సురేష్, బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహన్ పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ. గిరిజన శక్తి పొందుపరిచిన ట్రైబల్ డిక్లరేషన్ లోనే 34 అంశాలను మద్దతు తెలుపుతూ సహేతుకంగా, హేతుబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఉన్నాయని వాటిని ప్రతి రాజకీయ పార్టీ కూడా వారి వారి మేనిఫెస్టోలో పొందుపరచాలని డిమాండ్ చేయడం జరిగింది, ముఖ్యంగా వీటిలో గిరిజనులు ఎక్కువ శాతం ఉన్న జనరల్ నియోజకవర్గాల్లో 10 ఎమ్మెల్యే సీట్లను కేటాయించాలని, ట్రైబల్ యూనివర్సిటీ లో 80% విద్యా ఉపాధి అవకాశాలు గిరిజనులకే ఇవ్వాలని, జీవో నెంబర్ 3 నీ పునరుద్ధరించాలని, సేవలాల్ మహారాజ్ జయంతిని సెలవులు దినంగా ప్రకటించాలని,ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలో తండా కమ్యూనిటీ హాల్, ప్రైమరీ హెల్త్ సెంటర్లను ప్రభుత్వ గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని, మైదాన ప్రాంత ఐటిడిఏ ఏర్పాటు చేయాలని,పోడు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అదేవిధంగా మొత్తం 34 అంశాలను పొందుపరచడం జరిగింది రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి నియోజకవర్గంలో గిరిజన శక్తి నాయకులు వచ్చినటువంటి రాజకీయ పార్టీల అభ్యర్థులకు వినతి పత్రాలు ఇస్తూ హామీలు తీసుకోవడం జరుగుతుందని, నవంబర్ రెండో వారంలో సరూర్ నగర్ స్టేడియంలో లంబాడీల సింహగర్జన మహాసభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిలు విజయ్ నాయక్, సిద్ధార్థ నాయక్, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజారాం నాయక్, చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, పాండు, ఓయూ అధ్యక్షులు హనుమంతు నాయక్, నరేష్ నాయక్ మరియు గిరిజన శక్తి 33 జిల్లాల నియోజకవర్గ మండల నాయకులు పాల్గొన్నారు





# ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలి

- బీజేపి మహిళా నేత గోదావరి అంజిరెడ్డి
- రామచంద్రాపురంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

**పటాన్ చెరువిశాలభారతి :** ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజి రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలనుసారం రామచంద్రాపురం పట్టణంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. శుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమైతుందన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ద్వారా కాలనీలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ మాజీ మహిళా అధ్యక్షులు మహిళ బసమ్మ, భారతి నగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలు గీత, బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ ముదిరాజ్, బూత్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, యాదిరెడ్డి, ఐ. సత్యనారాయణ, కామేశ్వరరావు, రాములు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

**ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి పాలాభిషేకం చేశారు. రామచంద్రపురం పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాదులో పసుపు బోర్డు ప్రకటించారని తెలిపారు. దీంతో తెలంగాణ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామచంద్రాపురం డివిజన్ ప్రధాన కార్యదర్శి బలరాం, రాములు యాదవ్, కనకరాజు, భూపాల్ రెడ్డి, యాదిరెడ్డి, జైపాల్ రెడ్డి, పెంటా రెడ్డి, భారతి నగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలు గీత, ఎస్టి మోర్చా అధ్యక్షులు రవీంద్ర నాయక్, ఎల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# కోడిపందాల స్థావరంపై ఎస్ఓటి పోలీసుల దాడులు

- కోడిపందాల స్థావరంపై ఎస్ఓటి పోలీసుల దాడులు.
- సుమారు 50 మంది పైన అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడి.
- పక్కా సమాచారంతో పోలీసుల దాడి.
- 49 సెల్ ఫోన్లు, లక్ష ముప్పై నాలుగు వేల 490 రూపాయలు స్వాధీనం.

**జిన్నారం, విశాల భారతి:** బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారంతో ఎస్ ఓ టి పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్ ఐ లు రోహిత్ కుమార్, ధనుంజయ్ తెలిపిన వివరాలు ప్రకారం బొల్లారంలోని కోడిపందాలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నట్లు అక్కా సమాచారం అందడంతో టాస్క్ ఫోర్స్ ద్వారా దాడులు నిర్వహించి 49 సెల్ ఫోన్లు, ఆరు పందెం కోళ్ళు, సుమారు లక్షా 34వేల 490 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులందరినీ స్థానిక పోలీస్ స్టేషన్ కి అప్పజెప్పడం జరుగుతుందని వీరందరి పైన చట్టపరమైన చర్యలు ఉంటాయని వారు పేర్కొన్నారు.

# 'అభివృద్ధి పనుల ప్రారంభం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సారథ్యంలో తుర్కయంజాల్ అభివృద్ధి పథంలో ముందుందని బీఆర్ఎస్ కౌన్సిలర్ నారని కవితాశేఖర్‌గౌడ్ అన్నారు. తుర్కయంజాల్ 19వ వార్డు పరిధి కమ్మగూడ ఆర్టీసీ కాలనీ, జార్జివెంచర్, శ్రీగణేష్‌నగర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్లు, సీసీరోడ్డు పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్‌నాయక్, కౌన్సిలర్లు తాళ్లపల్లి సంగీతమోహన్‌గుప్తా, బొక్క శ్రీలత గౌతమ్‌రెడ్డి, కొండ్రు మల్లేశ్, బొక్క రవీందర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు కాకుమాను మరియమ్మ చిన్నయ్య, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ గౌని వినోద్‌కుమార్, రాయబండి శ్రీకాంత్‌చారి, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ తావుల శ్రీనాథ్ పాల్గొన్నారు.



# మేడిపల్లి నూతన డిఐగా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్ రావు

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి పోలీస్ స్టేషన్ నూతన డీఐగా ఉపేందర్ రావు ఆదివారం రోజు పదవీ బాధ్యతలు చేపట్టారు. మేడిపల్లి డిఐగా పనిచేస్తున్న మన్మథ కుమార్ ఉప్పల్ పోలీస్ స్టేషన్ డీఐ గా బదిలీ చేశారు. గతంలో ఉపేందర్ రావు ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో డీఐ విధులు నిర్వహించారు.



## రూ. 3 లక్షల ఎస్ఆర్ ట్రస్టు నిధులతో సీసీ కెమెరాలు

- శాంతన్ గ్రీన్ పర్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు
- సీసీ కెమెరాలు ప్రారంభించిన బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి



**పటాన్ చెరువిశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శాంతన్ గ్రీన్ పార్కులో రూ.3,00,000/ ఎస్ఆర్ ట్రస్ట్ నిధులతో ట్రస్ట్ చైర్మన్ సీ.అంజిరెడ్డి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అంజిరెడ్డి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. శాంతన్ గ్రీన్ పార్క్ కాలనీలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్నారని, వారి సౌకర్యార్థం ఎస్ఆర్ ట్రస్టు ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పటాన్ చెరు కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, అమీన్ పూర్ మండల అధ్యక్షులు ఆగా రెడ్డి, రామచంద్రపురం డివిజన్ ప్రధాన కార్యదర్శి బలరాం, భారతి నగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలు గీత రాములు యాదవ్, భూపాల్ రెడ్డి, పెంట రెడ్డి, జైపాల్ రెడ్డి, యాదిరెడ్డి, శాంతన్ గ్రీన్ పార్క్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రశాంత్ రెడ్డి, ట్రెజరర్ రాఘవేంద్ర స్వామి, జాయింట్ ట్రెజరర్ కిరణ్ కుమార్, రాజేష్, సర్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ పార్టీలో యువతకు పెద్ద పీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఇసుక బావి, వందనాపురి కాలనీల యువత

**పటాన్ చెరువిశాలభారతి :** సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత భారీ సంఖ్యలో బిఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఇసుక బావి వందనపురి కాలనీలకు చెందిన యువత భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు ఏనుగు నందివర్ధన్ రెడ్డిల నాయకత్వంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువకులందరికీ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడంతో పాటు దేశానికి ఆదర్శంగా నిలిపిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు, ప్రతిపక్ష పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలు డిపాజిట్ల కోసం పోటీ పడాలని సూచించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంకిత్ కుమార్, నిఖిల్ యాదవ్, సన్నీ బాబు, వంశీ, సాయి కిరణ్, సిద్ధు, కమల్, కార్తీక్, అవినాష్, మల్ల రెడ్డి, గణేష్, శివ, రుత్విక్, తదితరులు పాల్గొన్నారు.



## దళితులను మోసం చేసిన నాయకుడు కేసీఆర్

**కాంగ్రెస్ ఎస్సి సెల్ నియోజకవర్గ కన్వీనర్ ఎర్రోళ్ల జగన్.**

**షాద్ నగర్,విశాలభారతి:** దళితులను ముఖ్యమంత్రి చేస్తా అనే హామీ నుంచి మూడు ఎకరాలు ఇస్తానని నమ్మించి చివరికి దళితబంధు అనే పథకంతో దళితులను అత్యధిక సార్లు మోసం చేసిన నాయకుడిగా కేసీఆర్ రికార్డు సృష్టించారని కాంగ్రెస్ ఎస్సి సెల్ నియోజకవర్గ కన్వీనర్ ఎర్రోళ్ల జగన్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ ఎస్సి సెల్ మండల కమిటీని మండలాధ్యక్షుడు అంజయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఉమ్మెంత్యాల అంజయ్య,గౌరవ అధ్యక్షునిగా సి.మల్లేష్, ఉపాధ్యక్షులుగా పి.సుధాకర్,ఎం.శ్రీను,పి.నర్సింలు, ప్రధాన కార్యదర్శి చిర్ర నర్సింలు,సలహాదారులుగా బి. శ్రీను,చిర్ర నర్సింలు,డి.గణేష్ లతో పాటు కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకం కేవలం హుజురాబాద్ ఎన్నికల కోసం పెట్టిన పథకం అని, అక్కడ ఓడిపోవడంతో పథకాన్ని గాలికి వదిలేశారని ఆయన అన్నారు.మళ్ళీ మోసం చేయాలని చూస్తున్నారని కేసీఆర్ ను మోసపోయెందుకు దళితులు సిద్ధంగా లేరన్నారు.కార్యక్రమంలో నాయకులు కొమ్ముకృష్ణ,జంగగాళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'హరిద్వార్ రోడ్డు సమస్యను పరిష్కరిస్తాం'



**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్‌ను అభివృద్ధిలో ముందుంచడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్ ఫర్సన్ గుండ్లపల్లి హరితా ధన్‌రాజ్‌గౌడ్ అన్నారు. పురపాలిక పరిధి ఇంజాపూర్ 24వ వార్డులో సుమారు రూ.65లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు అనురాధ రాంరెడ్డి, హరితాధన్‌రాజ్‌గౌడ్ శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు. ఆపిల్ అవెన్యూ కాలనీ, శ్రీరంగాపురం కాలనీ, సాయినాథ్ కాలనీ, బాలాజీ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, మిథానీ కాలనీల్లో స్థానికులతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. 24వ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నామన్నారు. నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించామన్నారు. సుమారు 10 కాలనీలకు సమస్యగా ఉన్న హరిద్వార్ రోడ్డుకు వారితో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. ఈ రోడ్డుకోసం పాలకవర్గంలో ప్రత్యేక తీర్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొక్క వంశీధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లక్ష్మా రెడ్డి ,తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, చిన్నారెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమణ, విశ్వం, లింగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఆంజనేయులు, యాదవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ నేత,మల్లా రెడ్డి, ప్రభాకర్, హరిశంకర్, మల్లెల బాలరాజ్, లాజరస్, మోహన్ రెడ్డి, బిక్కు నాయక్, రాజు, రమేష్, భాస్కర్, నరేష్, సోమ్లా నాయక్, జయానంద్, రాంచందర్ వివిధ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈనెల 15 నుండి దసరా నవరాత్రి మహోత్సవములు



**ఆలయ కమిటీ చైర్మన్: కోలన్ బాల్ రెడ్డి.**

**జిన్నారం, విశాల భారతి:** ఈనెల 15వ తేదీ నుండి దసరా నవరాత్రి మహోత్సవములు బొల్లారంలోని భవాని సాయి శంకర దేవాలయంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ బాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం నాడు ఆయన మాట్లాడుతూ భవాని సాయి శంకర దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున ఆచార్యులు వారి ఆధ్వర్యంలో 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఆ రోజుకొక అమ్మవారి అలంకరణతో దర్శనమిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## చర్చిల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరువిశాలభారతి :** కుల మతాలకు అతీతంగా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రార్థన మందిరాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో గల మెథడిస్ట్ చర్చి పునర్నిర్మాణంలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన ముఖద్వారం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరువు పట్టణంలో అత్యంత పురాతన చర్చిలలో మెథడిస్ట్ చర్చి ఒకటని పేర్కొన్నారు. చర్చి పునర్నిర్మాణ పనులకు గతంలో 20 లక్షల రూపాయలు విరాళంగా అందించడం జరిగిందని, భవిష్యత్తులోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అర్హులైన క్రిస్టియన్లకు ప్రాధాన్యత క్రమంలో అందిస్తున్నామని తెలిపారు. రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి కేసీఆర్ ను నిండు మనసుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, చర్చి ప్రతినిధులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పది

- ప్రభుత్వ విప్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ.
- శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం పూర్తి సహకారం అందిస్తాం
- జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం భూమిలో ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లివిశాల భారతి:** ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో శేరిలింగంపల్లి జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసే విధంగా, జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో 1 ఎకరం స్థలాన్ని కేటాయించగా, ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ఆ స్థలంలో జర్నలిస్టు నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,జర్నలిస్టులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందుండి పాల్గొన్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు ఎంతో కాలంగా ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.టియూడబ్లూజే ఐజేయూ నాయకులు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పలు మార్లు తన దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలం ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వారి ఆదేశాలతో జర్నలిస్టులు ఎదురు చూస్తున్న సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో అధికారులను సమన్వయం చేసుకుంటూ శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం చందానగర్ లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం పూర్తి సహకారం అందజేస్తానని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం స్థలం కేటాయించాటనికి కృషి చేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గాంధీ, సీఎం కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నేతలు మారుతి సాగర్, మాధవ్ రెడ్డి,శేఖర్ సాగర్,విఠల్ రెడ్డి,తిరుపతి రెడ్డి, సలీమ్,గంట్ల రాజిరెడ్డి,రమేష్ సాగర్, వినయ్, ప్రసాద్, శ్రీనివాస్,మల్లేష్, కె. నాగమల్లేశ్వర్ రావు. అమృత్ గౌడ్,మెట్టు జగన్ రెడ్డి, ఖదీర్,లక్ష్మీనారాయణ,సాద నరేష్,వరుణ్, ప్రణయ్ రవీందర్ రెడ్డి,పి.సాగర్ గౌడ్, కిషోర్ కుమార్,లతో పాటు శేరిలింగంపల్లి పరిధిలోని జర్నలిస్ట్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



## హరిహర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటేడ్ ఆధ్వర్యంలో

# హరిహర ప్రీమియర్ లీగ్

- విజేత గా హరిహర జైంట్స్ టీం.
- బహుమతులు ప్రధానం చేసిన సాయి హరిహర ఎస్టేట్ అధినేత యాదవ రెడ్డి



**మేడిపల్లి,విశాలభారతి:** క్రీడలు మానసిక ప్రశాంతతో పాటు వ్యక్తుల మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని సాయి హరిహర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటేడ్ అధినేత బిల్డర్ యాదవ రెడ్డి తెలిపారు.ఆదివారం ఈస్ట్ హైదరాబాద్ కి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ శ్రీ సాయి హరిహర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటేడ్ ఆద్వర్యంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని తాము నిర్మించిన శ్రీ సాయి ఆనందమయి, శ్రీ సాయి సౌక్య అపార్ట్మెంట్ వాసులకు హరిహర ప్రీమియర్ లీగ్ పేరు తో కాచవాని సింగారం లోని స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ లీగ్ లో నాలుగు టీమ్స్ తలపడగా హరిహర జైంట్స్ టీం విజేత గా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిల్డర్ యాదవ రెడ్డి పాల్గోన్ని విజేతలకు ట్రోఫీ లు అందచేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు. ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆర్గనైజర్స్ సైదులు గౌడ్, రమేష్ రెడ్డి, వినయ్ రెడ్డి, భూపాల్, రాజు,జయరాం,సంతోష్ నర్రా ,విజేత టీం కెప్టెన్ ఫనీంద్ర పాల్గొన్నారు.

# పల్లెల రూపురేఖలు మారుతున్నవి

- గ్రామీణ రహదారులకు మహర్దశ.
- 18 గ్రామాల బీటీ రోడ్లకు రూ.46.22 కోట్లు.



**షాద్ నగర్, విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గంలోని గ్రామీణ రహదారులకు మహర్ధశ చేకూరనుంది.తాజాగా పంచాయతీరాజ్ శాఖ నుండి రూ. 46.22 కోట్ల నిధులను మంజూరు చేయించి నియోజకవర్గంలోని 18 గ్రామాలకు సంబంధించిన సుమారు 34 కిలోమీటర్ల మేర ఉన్న దారులను బి.టీ పనులతో ఆధునీకరించనున్నారు. ఫరూఖ్ నగర్ మండలం చిన్న చిలకమర్రి నుంచి కమ్మదనం వరకు రూ. 2.42 కోట్లు, కొండన్నగూడ నుంచి నాట్కో పరిశ్రమ రోడ్డు వరకు రూ. 2.3 కోట్లు, చించోడు నుంచి వెంకటరెడ్డిపల్లి వరకు రూ. 2.95 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ఎల్లంపల్లి వరకు రూ.2.4 కోట్లు, ఎలికట్ట రోడ్డు నుంచి కిషన్ నగర్ వరకు రూ. 2.35 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు నుంచి పీర్ల గూడం వరకు రూ. 2.25 కోట్ల నిధులు రోడ్లను బాగు చేసేందుకు విడుదలయ్యాయి. కేశంపేట మండలంలోని నిర్దవెల్లి నుంచి లింగంధన వరకు రూ. 5.30 కోట్లు, ఇప్పలపల్లి నుంచి శేరిగూడ వరకు రూ.2.44 కోట్లు, సుందరాపురం నుంచి లేమామిడి రోడ్డు వరకు రూ. 2.13 కోట్లు, జడ్పీ రోడ్డు నుంచి అవజ్ మియా పడకల్ వరకు రూ. 1 కోటి, వేములనర్వ ఎస్సీ కాలనీ మీదుగా చౌదరి గూడెం వరకు రూ.1.49 కోట్ల నిధులను బీటి రోడ్ల కోసం వెచ్చిస్తున్నారు. కొందుర్గు, చౌదరిగూడ మండలాలలో రేగడి చిలకమర్రి నుంచి కంకల్ వరకు రూ. 2.8 కోట్లు, పర్వతాపూర్ నుంచి నవపేట్ బీటీ రోడ్డు వరకు రూ. 2.22 కోట్లు, పెద్ద ఎల్కిచర్ల బీటి రోడ్డు నుంచి ముజాయిద్ పూర్ వరకు రూ. 3. 85 కోట్లు, బీటీ రోడ్డు నుంచి చింతకుంట తండా వరకు రూ.1.2 కోట్లు, రేగడి చిలుక మర్రి నుంచి చింతలపల్లి వరకు రూ 1.80 కోట్ల నిధులతో రోడ్లను ఆధునీకరించనున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో గ్రామీణ ప్రాంతాల రోడ్లకు అధిక నిధులను కేటాయిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తెలిపారు. ఏ ప్రాంతంలో అయితే రోడ్లు బాగుంటాయో, రవాణా వ్యవస్థ మెరుగ్గా ఉంటుందో ఆ ప్రాంతాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని చెప్పారు. పట్టణ ప్రాంతాలకు దీటుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా వ్యవస్థను అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంత బీ.టీ రోడ్లకు అధిక నిధులను కేటాయిస్తున్నామని చెప్పారు.



# 'నేరాల అదుపులో నిఘా కెమెరాలది కీలకపాత్ర'



**తుర్కయంజాల్, విశాలభారతి:** నేరాల అదుపులో సీసీ కెమెరాలు పాత్ర పోషిస్తాయని హయత్‌నగర్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూరు 15వ వార్డు శ్రీ వెంకటాద్రినగర్‌లో స్థానిక కౌన్సిలర్, బీఆర్ఎస్ అధ్యక్షులు వేముల స్వాతి అమరేందర్‌రెడ్డితో కలిసి సీసీ కెమెరాలను సీఐ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాలనీల్లో, ఇళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటుతో నిరంతరం నిఘా ఉంటుందని, ఎలాంటి సంఘటనలు జరిగినా క్షణాల్లో పోలీసులకు తెలిసిపోతుందన్నారు. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు తప్పనిసరని సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. సొంత ఖర్చులతో సీసీ కెమెరాల ఏర్పాటు చేయిస్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ సీఐ సురేష్, వెంకటాద్రినగర్ కాలనీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నక్క రమేష్‌గౌడ్, దోమలపల్లి శివకుమార్, వెంకటేశ్, కాలనీ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక



# నంది కంటి సమక్షంలో బి.ఆర్.ఎస్ గూటికి కాంగ్రెస్ నాయకులు

**అల్వాల్, విశాలభారతి:** మల్కాజ్ గిరి నియోజకవర్గంలోని వివిధ డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు నంది కంటి సమక్షంలో బి.ఆర్.ఎస్ గూటికి చేరారు. వారిని సాధారంగా గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. రాబోయే ఎన్నికల్లో మల్కాజ్గిరి లో తన సత్తా చూపిస్తానని నాయకులకు సవాల్ విసిరాడు.



# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

**మూడు చింతలపల్లి,విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గం మూడుచింతలపల్లి మండల పరిధిలోని ఉద్దమర్రి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ వారిచే ఏర్పాటు చేసిన పల్లె దవాఖానలను మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. అనంతరం మల్టి పర్పస్ ఫంక్షన్ హల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిఎమ్&ఎచ్ఓ శ్రీనివాస్, ఎంపీపీ హారిక మురళి గౌడ్,డీసీఎంస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

- **ఉద్యమకారులకు బీఆర్ఎస్ మొండిచెయ్యి.**
- **ఆవిర్భవం నుంచి పార్టీ జెండాలు మోసినా గుర్తించని వైనం.**

**అల్వాల్, విశాలభారతి:** మల్కాజిగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఆవిర్భవం నుంచి జెండాలు మోసిన ఉద్యమకారులకు పార్టీ మెండిచేయి చూపిస్తోందని ఉద్యమకారుడు యాప్రాల్ సాయికుమార్ విమర్శించారు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అణిచివేతకు గురవుతునే ఉన్నామని ఉద్యమంలో పనిచేసి పార్టీ జెండాలు మోసిన వారిని గుర్తించకుండా ఇతర పార్టీలనుంచి వచ్చిన వారకే పదవులు కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో నామినేషన్ ఉపసంహరించుకోవాలని పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్ ,ఈటెల రాజేందర్, పద్మా దేవేందర్ రెడ్డి అప్పటి ఎమ్మెల్యే కనకారెడ్డితో పాటు ఇంచార్జ్ గా వ్యవహరించిన పుట్ట మధుల సమక్షంలో తగిన నామినేటెడ్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలు నేటికీ నెరవేరలేదు. తిరిగి అసెంబ్లీ ఎన్నికల సమయంలో మైనంపల్లి హనుమంత రావు నామినేటెడ్ పోస్ట్ ఇప్పిస్తామన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లయిన ఇంతవరకు తమకు తగిన గుర్తింపు ఇవ్వలేదు ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బూడిద నరసింహా గౌడ్ ,మండల శ్రవణ్ గౌడ్ , జి రమేష్, మురళి, రామ్ రెడ్డి ,నందకిషోర్ ,రాజశేఖర్ ,చంద్రమౌళి ,శ్రావణి, చందన ,లలిత, లక్ష్మీ, నవీన్ ,లు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం అందరు పాటుపడాలి



**సికింద్రాబాద్,విశాలభారతి:** సామాజిక న్యాయ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఓయూలో ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో తెలుగు విభాగం హెడ్ ప్రొ. కాసిం అధ్యక్షతన చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల సాధన అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్ ముఖ్యఅతిథిగా హాజరై మండల్ మాట్లాడుతూ. దేశంలో ఓయూలో ఎన్నో పోరాటాలపై ఉద్యమాలపై అద్భుతమైన చైతన్యాన్ని రగిలించింది. అనేక ఉద్యమాలకు ఓయూ నాయకత్వం వహించిందని అట్లాంటి పోరాటాలలో తెలంగాణ పోరాటం ఒక గొప్ప మహోద్యమం ఈ పోరాటంలో అనేకమంది బడుగు బలహీన వర్గాల కు సంబంధించిన వారు అనేక త్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నారని చెబుతూ నేడు దేశంలో సామాజిక న్యాయాన్ని బతకకుండా పాలకులు చేస్తున్నారని దేశంలో ఓబీసీలు విద్యా ఉద్యోగ రాజకీయ ఆర్థిక రంగాలలో అత్యంత వెనుకబాటుకు గురైనరని ఆ వెనుకబాటు పోవాలంటే రాజ్యాంగం ద్వారా ప్రకారంగా బీసీలు 52 శాతం మంది ఉన్నారని వారికి వారి జనాభా దామాషాప్రకారంగా 52% రిజర్వేషన్ ఇచ్చి ఓబీసీ బిల్లును ప్రవేశపెట్టి బీసీలకు న్యాయం చేయాలని,ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి కంటే ముందు దేశంలో కులజన గనున జరిపి చట్టసభల్లో వెంటనే ఓబీసీ రిజర్వేషన్ బిల్లుని ప్రవేశపెట్టి విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.. ఆ విధంగా రాజ్యాంగ ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్లని అమలు జరిపితే అనేక రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రులుగా మంత్రులుగా ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా ప్రజాప్రతినిధులుగా ఎంపిక అవుతారని ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాలు అనేక పోరాటాలు చేసి తెలంగాణను సాధించుకుంటే బీసీలకు రావలసిన 52% రిజర్వేషన్లలో 10 శాతం రిజర్వేషన్లే బీసీలకు ఇచ్చి ,మిగిలిన 40% వాటాను ఆధిపత్య వర్గాలే అనుభవిస్తున్నాయి. పాయింట్ వన్ పర్సెంట్ కూడా లేని కులాలు నేడు ముఖ్యమంత్రులై కుటుంబ పాలన చేస్తుంటే మనం బానిసలుగా ఉంటున్నాం అన్నారు. ఇంకెన్ని రోజులు భరిద్దాం ఈ బానిసత్వాన్ని, దీని నుంచి విముక్తి పొందాలంటే బీసీలలో ఉన్న అన్ని కులాలు ఐక్యమై తమ హక్కుల సాధన కోసం తమ రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమించి రాష్ట్రంలో ఉన్న అణగారిన వర్గాలకు పెద్దన్న పాత్ర పోషించి మెజార్టీ ప్రజలు అయిన బీసీలు తెలంగాణ రాష్ట్రంలోకి అధికారాలకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ జెఏసి చైర్మన్ వై.ప్రభంజన్ యాదవ్, కో కన్వీనర్లు వలిగొండ రాములు, అన్వర్ ఖాన్ ,డాక్టర్ మేడి రమణ బి. సిద్దేశ్వర్ ,మేకపోతుల నరేందర్ గౌడ్ మహిళా కో కన్వీనర్ స్వరూప ,సుజాత, కంచర్ల బద్రి ,సోమ గాని నరేందర్ గౌడ్, మాతంగి ఓదేలు, చామకూరి రాజు, కోల జనార్ధన్ ,వెన్నపూస పరశురాజూ వెంకట్ విద్యార్థులు,ఉద్యోగులు సామాజిక న్యాయ జెఏసి కో కన్వీనర్ తెలంగాణ రాష్ట్ర డా.మేడి.రమణ పాల్గొన్నారు.

# 'మోదీ చిత్రపటానికి పాలాభిషేకం'



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఆదిభట్ల మున్సిపాలిటీ బొంగ్లూరు చౌరస్తాలో శిగవీరస్వామిగౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి బీజేపీ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ పొట్టిరాములు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో కృష్ణానీటి వివాదం పరిష్కారం కోసం కేంద్రం ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. అలాగే నిజామాబాద్‌లో పసుపు బోర్డు, ములుగులో గిరిజన యూనివర్సిటీ, మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించడటం వంటి ప్రజామోద కార్యక్రమాలు మోదీ సర్కార్ చేపట్టిందన్నారు. తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యమని, భారతీయ జనతాపార్టీకి రాష్ట్రంలో రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శిగ ప్రభాకర్ గౌడ్, మనోహర్ లాల్, ఆదిభట్ల మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు సిద్ధ గౌని గణేష్ గౌడ్, ఐలయ్య, ఆదిభట్ల మున్సిపాలిటీ మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లెపల్లి శ్రీదేవి, మహేష్, యాదగిరి, తులసిగారి కుమార్, రాజు, శ్రీశైలం, ఆంజనేయులు, పద్మ, శోభ, వరలక్ష్మి, మహేశ్వరి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అడుగు జాడల్లో నడుద్దాం

శామీర్ పేట్, విశాలభారతి: శామీర్ పేట్ మండల, పరిధిలోని బాబాగూడా గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికీ ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ మేడి రమేష్ పూలమల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ పౌరులందరికీ సమానత్వాన్ని చాటిచెప్పిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అలాంటి మహానీయుని ఒక కులానికి మాత్రమే అంకితం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,శ్రీనివాస్,దశరథ నవీన్ కుమార్, పరశురాం, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు



# ఐదు స్థానాల్లో పోటీ చేస్తాం

**అల్వాల్, విశాలభారతి:** రానున్న శాసనసభ ఎన్నికల్లో ఐదు స్థానాల్లో నుండి బరిలో ఉంటామని తెలంగాణ జన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు భద్రగమ ఆంజనేయులు అన్నారు. అల్వాల్ లోని ప్రొఫెసర్ జయశంకర్ ధర్నా చౌక్ వద్ద జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ జన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు ఎమ్మెల్యే స్థానాలకు పోటీ చేసెందుకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర నాయకులు మారం లక్ష్మారెడ్డి అశోక్ రెడ్డి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర వీరన్న మేడ్చల్ జిల్లా కార్యదర్శి దయాకర్ రెడ్డిపల్లి శ్రీనివాస్ యువజన విభాగం అధ్యక్షులు రాజు ముదిరాజ్ జిల్లా నాయకులు గాండ్ల లక్ష్మణ్ వెంకటాచారి రవికుమార్ దయాకర్ గౌడ్ విష్ణుమూర్తి మొదలైనవారు పాల్గొన్నారు.